# బలిపీఠం

★

* రచన : శ్రీ బత్తిన శ్రీనివాస్ ప్రసాద్ *



రవి ప్రసాద్ బి. ఎస్సి. ఫస్టు ఇయర్ చదువుచున్నాడు.

'అతడు ఎస్ఎస్ఎల్సి'లో జాయిన్ అయి నెల రోజులకే కేంప్ వేశారు. అది ఒక మారుమూల కొండ ప్రాంతం. ఎండా కాలంలోనైనా ఆ ప్రాంతంలో మంచు పడుయు వుంటుంది. ఉదయం ఎనిమిది గంటలవరకు చలి, ఒణికిస్తుంటుంది. సాయంత్రం నాలుగు గంటలకే అందరూ ఇండ్లకు చేరుకొని ఉన్ని కంబళ్ళల మద్య వుంటారు. అవి లేనివారు దుక్కలు మంటపెట్టి, చలి కాస్తారు. ఎప్పుడూ అక్కడ ఇదే పరిస్థితి. అలాంటి ప్రాంతానికి రవి మిగతా వారు పది రోజుల పాటు ఆ ప్రాంత ప్రజలకు ఉచిత సేవలు అందజేయాలి. యాభై మంది స్టూడెంటు కాలేజీ బస్సుల్లో ప్రాంతానికి చేరుకున్నారు. ఎగుడుదిగుడు లోయలలో ఆ ప్రాంతమంతా నిండి వుంది. సరిగా. పన్నెండు గంటలకు అ పూరిళ్ళకు ప్రవేశించారు. అది ఒక కొయ్యి (కొండవాళ్ళ) గ్రామము. వాళ్ళ వేష భాషలకు. వీరి వేష భాషలకు చాలా తేడా వుంది. అతి స్పష్టంగా కన్పిస్తుంది. రవి. స్నేహితులు కలసి టెంట్స్ వేసుకున్నారు. వంటలు చేస్తున్నారు. స్టూడెంట్సు కొంతమంది చెట్ల క్రింద పరదాలు పరచి కూర్చొని వివిధ విషయాల గురించి ముచ్చటించుకుంటున్నారు. రవి వంటల్లో సాయం చేస్తున్నాడు. టూర్ ఆర్గనైజర్స్ అక్కడ పరిస్థితిని పర్యవేక్షిస్తూన్నాడు. సరిగ్గా రెండు గంటలకు వంటలు ముగిశాయి. అందరూ కలసి భోజనాలు చేస్తూండగా కొండ పిల్లలు వచ్చి చూస్తున్నారు.

అందరూ టూర్ ఆర్గనైజరులో గ్రామములోకి ప్రవేశించి పరిస్థితులను గమనిస్తున్నారు. ''ఆ పూరు నుండి ప్రక్క ఊరికి బండిబాట వేయడం, ''ఆ గ్రామానికి తరచు వచ్చే మెదడు వాపు వ్యాధి నివారణ గురించి తెలియజేసి మందులు ఉచితంగా యివ్వడం. ఆరోగ్య కార్యక్రమాలు అమలు జరపడం. ఇంకా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వారి ప్రణాళికా సారాంశం. గ్రామమంతా చూసి వచ్చేసరికి సాయంత్రమయింది. అందరూ చలికి తట్టుకోలేక మంటలు వేసుకొని కాచుకుంటున్నారు. వివిధ రకవు ఆటల్లో నిమగ్నమై పోయిరి. రవి ఆ రోజు చేసిన పనులను డైరీలో రాస్తున్నాడు.

రాత్రి ఏడు గంటలకు భోజనాలు ముగించి. ఎనిమిది గంటలకు సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ ప్రజలు చలిని లెక్క చేయకుండా వచ్చి కూర్చొని వాళ్ళు వేసే నాటకాలు చూస్తున్నారు. పాటలను వింటున్నారు. ఆ రాత్రి అలా గడిచింది.

ఉదయం రవి లేచి కాలకృత్యాలు తీర్చుకొని గ్రామము ఆ చుట్టూవున్న అడవులను, ప్రకృతినీ చూడటానికి బయనోప్యాకుతో బయలుదేరాడు. మనస్సుని హద్దుకునే దృశ్యాలు గురించి తాను డైరీలో రాస్తున్నాడు.

ఫొటోలు తీస్తూండగా తేలు - పాదం మీద కుట్టింది. కుట్టిన బాధ భరించరానిదిగా వుంది. ఇంతలో కర్రలు ఏరుతూ ఓ కొండపిల్ల అటువైపు రావడం. వాడి పరిస్థితికి బాధపడి కుట్టిన భాగాన్ని నోటితో కొరికి ఆకు పసరలుతో

కట్టు కట్టింది.

''దొరబాబు కుట్టింది సామాన్య తేలు కాదు. కొండ తేలు. ఇది కుడితే ఎంతటివాడయినా నురగలు క్రక్కి చని పోతారు. మా కొండ తల్లి దయ చూడబట్టే బ్రతికి బయట పడ్డారు'' అంది. ఆమె చేసిన సేవకు ధన్యవాదాలు తెలిపి వెనుదిరిగి గూడానికి వచ్చేసాడు.

ఆ కొండపిల్ల గురించి తెలుసుకున్నాడు. ఆమె గూడెం పెద్ద కూతురు చదువుకో లేదు. బయటకు ఘటువుగా కన్పించినా చాలా మంచి పిల్ల. పెళ్ళి కాలేదు. అ కొండ వాళ్ళలో అందగత్తె అనుకోవచ్చు. ఆమె మంచి గుణం నచ్చింది. ఆకు పసరపోసి వెళ్ళిపోయింది.

''ఒరే రవీ! ఎలాగయితే ఓ కొండపిల్లను సంపాదించు కున్నావు. ఈ ప్రేమ ఎంతదాకా వచ్చిందో చెబితే ఆపైన మేము చేయనలసిన పని చేస్తాము.'' నవ్వుతూ కిరణ్ అంటే—

''ఒరే? ఆ కొండపిల్లను మనువు ఆడితే వీడు ఈ గూడెంకు పెద్ద రాజు అవుతాడురా? అప్పుడు ఎంచక్కా మనం ఈ గూడానికి వచ్చి హాయిగా గడపవచ్చునురా!'' అన్నాడు దాసు.

''చాలు లెండిరా!'' అంటూ నవ్వుతూ రవిప్రసాద్ వాళ్ళనుండి దూరంగా వెళ్ళిపోయాడు. ఒంటరిగా ఆలో చిస్తున్నాడు.

టూర్ ఆర్గనైజర్ పిలుపుతో యీ లోకానికి వచ్చి ఫ్రెండ్సుతో గూడెం పెద్ద దగ్గరకు వెళ్ళారు. ఆయన చెప్పింది విని అక్కడ ప్రతివారి యింటికి వెళ్ళి వివిధ విష యాలు గురించి అడిగి. చెబుతున్నారు. ఆరోగ్య కార్య క్రమాలు చేబట్టారు.

రోడ్డు వేసే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.

రవి అందరిదగ్గర మంచివాడుగా పేరు తెచ్చుకున్నాడు. ప్రతి పూట కొండపిల్ల ఏదో ఒక ఫలం తెచ్చి ఇచ్చి వెళ్తూ వుంది ఒకరోజు రాత్రి రవిప్రసాద్ రాముడు వేషం వేసి అక్కడ వున్నవారందరిని ఆశ్చర్య పరచాడు. రవి రాము

With best compliments from :

Regd No. 6233




Phone : 21852

o కలర్ బనియన్లు o డోరియా o జెట్టీలు

JEYA GANESH KNITTING CO.,
71, Appachinagar Main Road, TIRUPUR-638 507.

డుగా వున్నప్పుడు ఆ ప్రజలు పాదాలకు పూలుజల్లి కాళ్ళకు నమస్కరిస్తున్నారు. అందులో రాముడుగా పూజలు జరుపుతున్నారు, వాడు వేసే నాటకమును రెప్ప వాల్చకుండా చూస్తున్నారు. అది సీతను లక్ష్మణుని చేత అడవికి పంపిన తరువాత రాముడు తను చేసిన క్రూరకృత్యమునకు మనసులో పశ్చాత్తాప పడటం. అక్కడ వున్నవారందరినీ కంట తడి పెట్టించింది. ఆ గూడానికి ఆదర్శరాముడుగా చిరస్థాయిగా గుండెల్లో నిలిచిపోయాడు.

ఆ తరువాత రవి ఎక్కడ ఎవరికి కనిపించినా కాళ్ళకు నమస్కరిస్తున్నారు. ఎంత వారించినా లాభం లేకపోయింది.

ఆ రోజు—రవిప్రసాద్ చే అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం చేస్తుంటే కొరవాళ్ళు పాదాలు మీద పూలు జల్లి కాళ్ళకు నమస్కరించుచున్నారు. మరోసారి తాను వాళ్ళకు దైవంగా కనిపించాడు. కొండవాళ్ళల్లో ధృవ తారగా నిలిచిపోయినాడు.

సరిగ్గా ఎనిమిది రోజులు గడిచినాయి. ఇక చివరి రెండు రోజులు మాత్రమే. ఆ రాత్రి కార్యక్రమాలు ముగించుకొని అందరూ మంటలు కాస్తూండగా ఇంతలో గౌరమ్మ వచ్చి పళ్ళు. కాయలు యిచ్చి ఏదో చెప్పాలనుకున్న సమయం. తను ఆమెకు ఏదో చెప్పాలన్న తపన రెండూ ఒకటై దగ్గర పడుతూ వుంటే, ఇంతలో ఆర్గనైజర్ పిలవడం. వెంటనే అతనితో వెళ్ళిపోవడం బాధ అనిపించింది.

With Best Compliments From :




Phone : 31701, 24432

**SREE SRINIVASA FOUNDRY**

Ammankulam Road, COIMBATORE - 641 037.

'కథాంజలి' జన్మదిన సంచికకు మా శుభాకాంక్షలు !




నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు

విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.

అన్ని విధములైన కలర్ కమలములూ

మా వద్ద దొరుకును.

మా వజ్రములకు గ్యారంటీ యివ్వబడును.

—: వివరములకు :—

Phone No. 27468

**NOVEL DIAMOND WORKS**

7-A 2, North Sowrastra St. : TIRUCHIRAPPLLI - 620 008

ఆ రోజు ఉదయం చూస్తే ఆ గూడెం అంతా మామిడి తోరణాలుతోను, రంగు రంగుల కాగితాలతోను, కొబ్బరి ఆకులుతోను శోభాయమానంగా అలంకరించి వుంది. ఆశ్చర్యపడి అక్కడ వాళ్ళను అడిగేసరికి కొండదేవతకు ప్రతి సంవత్సరం సంబరం చేస్తూ వుంటారని, అదే మాదిరిగా ఈ సంవత్సరం ఘనంగా చేయాలని అనుకున్నాం అంటున్నారు.

ఈ రోజున దేవతలకు కోళ్ళను, మేకలను, గొర్రెలను, బలి యిస్తారని యీ సంవత్సరం ఎన్నడూ చేయని విధంగా సంబరాన్ని మంత్రిగారు జరిపిస్తున్నారు. దేవతకు మేకలు, గొర్రెలు, కోళ్ళు బలి చేస్తారని చెప్పగానే విని ఆశ్చర్యపడి బాధపడి ''ఇది ఎక్కడి మనుషులండీ! పశు బలి లేకుండా సంబరం జరిపించలేరా? దేవత రక్తం త్రాగుతుందా? కోరుతుందా? ఛీ, వీళ్ళు మనుషులా! రాక్షసులా! రక్తం కోరే దేవత దేవతే కాదు. రాక్షసి. మహాకాళి.

''ఏమండీ! ఈ పశుబలి ఆపడానికి ఎవ్వరూ ప్రయత్నించరా?'' ప్రశ్నించాడు రవి.

''అమ్మో! ఆపుతే మహా పాపం. ఆ దేవతనకు కోపం వచ్చి పంటలు పండకుండా, వానలు పడకుండా, కరువు కాటకాలలో నింపేస్తుంది. దేవత కోపం తగ్గించడం మన తరం కాదు'' అన్నాడు ఓ కోయివాడు.

''ఛ-ఛా! ఇంకా అనాగరికులుగా వున్నారే. మీరు చేసే జంతు బలి మహా పాపం! అని తెలిసి చేస్తూ, ప్రభుత్వానికి తెలిస్తే, చేసిన వారికి, చేస్తున్న వారికి కఠిన శిక్ష వేస్తుంది. తెలుసా?''

''అవేమీ తెలియవు బాబూ! సర్కారు వారికి తెలిసినా ఏమీ అడ్డగించరు. మంత్రిగారు సర్కారుగారి మనిషే కదండీ! మరి ఆయనే పశుబలి చేస్తుంటె, చేయిస్తూంటె మరి ఆయనగారికి సర్కారువారు ఏ శిక్ష విధిస్తారు చెప్పండి. సర్కారువారి మాటలు మూటలవరకే నండి, కాని చేతులు వరకు రావు. వస్తే గొడవలు జరిగి పోతాయండి!'' అమాయికంగా అన్నాడో కొండవాడు.

''ఇక్కడ అన్యాయం జరుగుతుంటే చూచి ఆనందించడమే గాని దాన్ని నివారించేవారు లేరా? నేను ఒక స్వచ్ఛంద నాయకున్ని అయివుండి ఈ దురాగతాన్ని ఆనందంగా చూడటమా? చేతగాని వాడిలాగ నోరు వెళ్ళబెట్టి వుండడమేనా? నో! అది అలా జరగడానికి వీలులేదు. నా ప్రాణం పోయినాసరే ఈ ప్రాంతంలో పశుబలి నాశనం

With Best Compliments From :




మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన
ఆకులతో, నిపుణులైన పనివారలచే
తయారు చేస్తున్నాము.

★

మల్లీస్సేరి బీడీలు

★

అత్యుత్తమమైనదని లక్షలాది
ప్రజలు వాడుతున్నారు.

Grams : "Mallisseri" Phone : 24031

**Malliseri Beedi Works**

SULLIVAN STREET, : : COIMBATORE - 641 001.

చేయాలి. పశుబలి పోయేలాగ చేస్తాను. ఎస్...చేసి తీరు తాను!'' అంటూ దృఢంగా నిశ్చయించుకొని ముందుకు రాగా, దేవత చుట్టూరా మేకలు, గొర్రెలు, కోళ్ళు పసుపు కుంకుమబొట్టు పెట్టి దేవతకు మొక్కుతున్నారు. గొర్రె, మేక దగ్గర ఒక్కొక్క వ్యక్తి పదునైన కత్తి పట్టుకొని చూస్తున్నారు. ముందుగా మంత్రిగారి గొర్రె దేవతకు బలి యివ్వడానికి నిర్ణయించారు.

ఆ ప్రాంతానికి రవి, స్నేహితులు వచ్చి ఆపాలని ప్రయత్నించి విఫలులయినారు. రవిప్రసాద్ రంగంలోకి ప్రవేశించినప్పుడే డప్పులు మ్రోగుతున్నాయి. మేకలును, గొర్రెలును దేవతముందు నిలబెట్టి కత్తులు ఎత్తి చూస్తున్నారు...

రవిప్రసాద్ దేవతను చేరి చేతిలో వున్న కత్తితో ముందుకు ఉరికి స్వారీ చేస్తూ అందరిని తన వైపుకు ఆకర్షించేందుకు చేస్తున్నాడు. అందరూ రెప్ప వాల్చకుండా అతని విలువిద్యా ప్రదర్శనను తిలకిస్తున్నారు. రవిప్రసాద్ ప్రదర్శన చేస్తూ-చేస్తూ కత్తిని మెడ మీదకు ఒక్కసారిగా తీసుకొని వచ్చేసరికి పదునైన కత్తి మెడను ఛేదించుకొని వచ్చేసరికి పదునైన కత్తి మెడను ఛేదించుకొని రెండవ వైపుకు వచ్చింది. మెడకాయి మీదవున్న తలకాయి దేవి కాళ్ళముందు రక్తం నురగలు క్రక్కుతూ పడింది మెడ నుండి రక్తం. ఒక్కసారిగా చిమ్మి దేవత మీద పడింది. అందరూ నిర్ఘాంతపోయి చూస్తున్నారు. మరి కొందరు చూడలేక కళ్ళు మూసుకున్నారు. అందరి ఆర్తనాదాలు నిలయ తాండవం చేస్తున్నాయి అప్పుడు తల యిలా పలికింది:

''అలా చూస్తున్నారేం ప్రారంభించండి మీ బలి! ఒక ప్రాణి మెడ తెగితే ఎలాంటి ఆవేదన, బాధ పడుతుందో కళ్లారా చూడండి.

మొండెం నేల మీదపడి గిలగిల తన్నుకుంటూ చివరకు నిశ్చలస్థితికి వచ్చింది. ఆ దృశ్యం చూడలేక కళ్ళు మూసుకున్నారు. చిన్నవాళ్ళు జడుసుకున్నారు.

లిప్తకాలంలో జరిగిన పనికి ఎవరి నోటా మాటరాలేదు, అక్కడ వారి ఆర్తనాదాలు ప్రతిధ్వనించాయి.

గౌరమ్మ వచ్చి చూచి తట్టుకోలేక చేరి మొండెం చేతిలో వున్న కత్తి తీసి ఒక్కసారిగా పొట్టలో గ్రుచ్చుకుంది (పొడుచుకుని). అమ్మా-అమ్మా అంటూ 'మరణయాతన' పడుతూ తెగిన బుర్రను తీసి వడిలో పెట్టుకుని ముద్దులు పెడుతూ ''పట్నం బాబూ! నేను నీ దగ్గరకే వచ్చేస్తున్నా. ఇక మన ఇద్దరినీ ఏ దేవత విడదీయదు. ఎంతో హాయిగా

వుందాము. వీళ్ళు మనుషులు కారు. మనిషి రూపంలోవున్న రాక్షసులు. రక్తం త్రాగే నరరూప రాక్షసులు. వీళ్ళ దుర్మార్గానికి నీ జీవితాన్ని బలి చేసుకున్నావా? వెళ్లు నీ రక్తాన్ని త్రాగడానికి, మాంసాన్ని తినడానికి సమర్థులే. ప్రాణం లేని రాతిబొమ్మలను పూజించే వెర్రివారు. మూర్ఖులు.

అమ్మా...దేవతా...నీవు ఇంత కాలం వున్నావనుకొన్నాను. నిన్ను చేరి పూజలు చేసి మొక్కాను. నా పూజలకు ఫలితం యిదేనా? నీ భక్తుల మూర్ఖతనానికి నా మగడు ఆత్మత్యాగం చేసాడే! అది నీ రాతి హృదయాన్ని కదిలించిందా? లేదు. అసలు నీవు లేవు. నీవు కరుణామూర్తివి కావు. వేడి నెత్తురు త్రాగే రాక్షసివి. ఇకమీద నిన్ను తలంచరు, పూజించరు. నీ ముఖం చూడరు. అవును చూడరు. అంటూ వెల్లకిలా తన్నుకుంటూ ప్రాణాలు విడిచింది.

''అమ్మా...గౌరమ్మా!'' అంటూ అందరూ శోకాలు మొదలు పెట్టారు. అక్కడ వున్నవారిలో భయం. క్షణక్షణం ఆ దృశ్యం అగుపిస్తూ వుంటే హృదయం ద్రవించి పోతున్నది.

రవిప్రసాద్ స్నేహితులు చుట్టూ చేరి బాధ పడుతూ ప్రార్థనలు చేస్తున్నారు. శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. మరణ వార్తను వెంటనే యింటికి తెలియచేసారు. రవిప్రసాద్ తండ్రి, తల్లీ అందరూ వచ్చి చూచి దుఃఖిస్తున్నారు. తల బాదుకుంటున్నారు. ఎవరు ఓదార్చినా తగ్గని శోధన.

ఈ వార్త క్షణాల్లో ఊరూరా ప్రాకి పోయింది... కాలేజెస్ అన్నింటికీ తెలిసిన వెంటనే ఆ ప్రాంతానికి వచ్చి చూచి బాధ పడి శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు మరునాడు వార్తా పత్రికలు కోడి కూస్తున్నాయి. చదివిన వారు, విన్న వారు దిగ్భ్రాంతి చెందుతున్నారు.

రవిప్రసాద్, కొండపిల్ల ప్రేమ 'లైలా-మజ్నూ'లుగా పేర్కొంటున్నారు. కొండపిల్ల, గౌరమ్మ ప్రేమ ప్రతి స్త్రీకి ఆదర్శం కావాలన్నారు అందరూ రవిప్రసాద్‌ని.

'ది ఫాదర్ ఆఫ్ లవ్' అన్నారు. ఈ వార్త ప్రధాన మంత్రికి తెలిసి హుటా హుటిగా ఆ ప్రాంతానికి వచ్చి చూసి ఇలాంటి గొప్ప వ్యక్తి ధృవతారగా చిరస్థాయిగా వుండి పోతాడని నివాళ్ళు అర్పించిరి. ఎక్కడ వున్నా, ఏ నోట విన్నా ఈ సాహస వీరుని త్యాగ గాధ.

With Best Compliments From :



SARADA BANIANS
SARADA KNITTING MILLS
TIRUPUR - 638 602
Phone : 23243, 26989

''ది ఫాదర్ ఆఫ్ లవ్!'' అన్నారు.
ఈ వార్త ప్రధాన మంత్రికి తెలిసి హుటా హుటిగా ఆ ప్రాంతానికి వచ్చి చూచి ఇలాంటి గొప్ప వ్యక్తి ధృవ

కథాంజలి
[చక్కని కథల మాస పత్రిక]
స్థాపితం : 1988
విడి ప్రతి : వెల : 1-00
సంవత్సర చందా : రూ. 22-00
(రెండు ప్రత్యేక సంచికలతో సహా)
నేడే చందాదారులుగా చేరండి.
అన్ని హిగ్గిన్‌బాదమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.
కథాంజలి
నెం. 10. మురుగేశ ముదలి వీధి,
మదరాసు - 600 079.

తారగా చిరస్థాయిగా వుండిపోతాడని నివాళ్ళు అర్పించిరి. ఎక్కడ వున్నా, ఏ నోట విన్నా ఈ సాహస వీరుని త్యాగ గాథ.

ఆ రోజున ప్రధాన మంత్రి తదితర ఉన్నతాధికారుల సారధ్యంలో అన్ని రాజ లాంఛనాలతో రవిప్రసాద్‌కి, కొండపిల్ల గౌరమ్మకు అంత్యక్రియలు జరిపించారు.

కాలేజి స్టూడెంట్సు రవిప్రసాద్ చితి మంటల సాక్షిగా 'జంతు బలి' చేయమని, చేసేవారిని నివారిస్తామని ప్రతిజ్ఞ చేసిరి.

వారం రోజులు దేశంలో సంతాప దినాలుగా ప్రకటించారు. ఆ వారం రోజులు వివిధ సంస్థలు రవిప్రసాద్, గౌరమ్మలకు శ్రద్ధాంజలి ఘటించారు.

బలి చేసుకున్న ఆ ప్రాంతంలో ఆ ఇద్దరి విగ్రహాలు ప్రతిష్ఠాపించారు. ఆ త్యాగమూర్తి తల్లిదండ్రులకు ప్రధాన మంత్రి ఓదార్పు మాటలతో పరామర్శించి ఢిల్లీ వెళ్ళిపోయారు.

ఓ ప్రాణిని బలి చేయడానికి ఎవ్వరూ సాహసించలేక పోతున్నారు. భోజనం చేస్తున్నపుడు ఆ దృశ్యం అగుపించే సరికి వుండలేక, తినలేక పోతున్నారు.

ప్రభుత్వం పది రోజులు ఏ దేవతకు ప్రాణ బలి చేయరాదని, చేసిన వారిని, చేయించిన వారికి కఠిన శిక్ష విధించబడునని ప్రకటించబడింది.

ఇలాంటి కారణం ఎప్పుడూ జరగకుండా వుండేటందుకు దేవాలయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయించారు. టి. వి. లోను, వాల్‌పోష్టర్లలోను జంతు బలి చేయరాదని ప్రభుత్వము హెచ్చరికలు చేయిస్తూ వుంది.

ఈ వార్త విదేశాలుకు కూడా ప్రాకి, రవిప్రసాద్ ప్రాణ త్యాగానికి మెచ్చుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. దేశ విదేశాలలో రవిప్రసాద్ పేరు మీద స్వచ్ఛంధ సంస్థలు నెలకొల్పబడి అతని ఆశయాలను చాటి చెబుతున్నాయి.

ప్రభుత్వం రవిప్రసాద్ పేరు మీద అవార్డులు ప్రకటించింది. రవిప్రసాద్ తాలూకా వస్తువులన్నీ ఒక మ్యూజియంలో భద్రపరచారు.

ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన రవిప్రసాద్ ఈనాడు ప్రపంచానికే ఆదర్శప్రాయుడయినాడు. అంటే అతిశయోక్తి లేదు. *

With best compliments from :

**Bharath Textiles**

—: Manufacturers of :—

ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS

P. B. No. 19, Behind Royal Theatre.

BHAVANI - 638 301

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాణాలు మరియు బెడ్‌షీట్లు చాలా ప్రసిద్ధమైనది.

వాడిన ప్రతివారూ పదే పదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

Edited and Publisbed by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali St., Madras-79.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001